


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,26 జులై 2025

8 పేజీలు




# మనసు ఉన్న మా రాజు

- ప్రజల గుండెల్లో చెరగని ముద్ర మంత్రి సుభాష్..
- మానవత్వానికి నిలువెత్తు రూపం బడుగు,బలహీనలు, పేదల పాలిట పెన్నిధి..
- తెలుగుదేశం గౌరవాన్ని ఎలుగెత్తి చాటిన నేత..
- మంత్రిగా డే టూ డే మానిటరింగ్
- ప్రజల వెన్నంటి ఉండి సుపరిపాలన అందించిన మంత్రి సుభాష్
- రూ.కోట్లాది రూపాయలతో రామచంద్రపురం నియోజకవర్గం అభివృద్ధి...

నిండు ఆకాశమంత మనసు ఉన్న రాజువయ్యా.. పండు వెన్నెల లాంటి చల్లని చూపుల రేడు వయ్యా.. అంటూ మంచి మనిషి యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ రాశారో ఓ సినీ కవి..ఈ మాటలు కరెక్టుగా మన మంత్రి సుభాష్ కు సరిపోలుతుంది అనడం అతిశయోక్తి కాదేమో.. ఎందుకంటే మానవతా విలువలే ప్రామాణికంగా..కుల..మత..వర్గ ప్రాంతాల భేదాలు లేకుండా ఆపద అంటే ఆదుకోవడం.. కష్టం అంటే కరిగిపోవడం.. తనను నమ్ముకున్న ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపన పడుతూ..అలుపెరగని నిత్యా శ్రామికునిలా...ఓర్పు సహనానికి మారుపేరులా.. కష్టకాలంలో ఉన్న వారిపట్ల.. ఆపద్బాంధవుడిలా.. పేదల పెన్నిధిగా అన్నిటినీ మించి తండ్రిని మించిన తనయుడిగా.. “సేవే సత్యం.. సేవే నిత్యం” అని పరితపిస్తూ అందరి ఆత్మీయుడిగా..బంధువులా..తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నా మన అమాత్యులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌పై ఉభయగోదావరి జిల్లాల సూర్య బ్యూరో కొమ్మన సతీష్ బి.ఎ.బి.ఎల్ అందించిన ప్రత్యేక కథనం....

ఉభయ గోదావరి జిల్లాల సూర్య బ్యూరో

- మిగతా 5 లో..





పేదలకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సుభాష్



వర్షంలో రైతుల బాధలు తెలుసుకుంటున్న మంత్రి సుభాష్



పేదలకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సుభాష్



91 మంది పిల్లలను దత్తత తీసుకున్న మంత్రి సుభాష్

## పామ్ ఆయిల్ తోటలు రైతులకు అధిక లాభాన్నిస్తున్నాయి ...

### -ఉభయ గోదావరి జిల్లా గండేపల్లి మండలంలో పామాయిల్ తోటలు సాగు ఎక్కువ -ఎమ్మెల్యే జోతుల నెహ్రూ



**గండేపల్లి,మేజర్‌న్యూస్** : పామాయిల్ తోటల పెంపకం రైతులకు అధిక లాభాలను స్థిర ఆదాయాలను ఉందని, అలాగే ఉపయోగ గోదావరి జిల్లాలో గండేపల్లి మండలంలో రైతులు పామాయిల్ తోటలను అధికంగా సాగు చేస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం మురారి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర కాకతీయ కళ్యాణ మండపం పామ్ ఆయిల్ తోటల విస్తరణ మహెూత్సవం శుక్రవారం. ఆంధ్రప్రదేశ్ ఉద్యానశాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించి రైతులకు ఆయిల్ పామ్ మొక్కలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పామ్ ఆయిల్ మొక్కలు నాటి మాట్లాడుతూ, పామాయిల్ పంట దేశానికి అవసరమైనదే కాకుండా, రైతుకు స్థిర ఆదాయం ఇచ్చే

- తరువాయి 2లో..

## రోగులకు సరఫరా చేసే ఆహారంపై అసంతృప్తి

### - ఆసుపత్రి సందర్శించిన ఎమ్మెల్యే



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు సరఫరా చేసే ఆహారంపై రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అసంతృప్తి వ్యక్తం చేసారు. ఆస్పత్రి వద్ద రోగులకు అందించే భోజన నాణ్యత బాగోలేదని కాంట్రాక్టర్‌పై అసంపూర్తి వ్యక్తం చేశారు. ప్రతి రోగి పట్ల వైద్యులు స్నేహభావంతో మెలగాలని సూచించారు. రంప చోడవరం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి వైద్యులు అందుబాటులో ఉండి, రోగులకు సకాలంలో వైద్యం అందించాలన్నారు. అలాగే వైద్యులకు ఎటువంటి ఇబ్బందులున్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆస్పత్రి వద్ద ఆన్లైన్ సేవలపై వైద్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా దీనిపై రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేటప్పుడు వారు తీసుకుని వెళ్లవలసిన పత్రాలు ఫోన్ నెంబర్లు, ఆధార్ కార్డులపై గ్రామస్థాయిలో ఆశ, ఏఎన్ఎంలు ద్వారా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు.అనంతరం రంపచోడవరం మండలంలోని గురుకుల కళాశాల, పాఠశాలను సందర్శించి, అక్కడ అమలవుతున్న భోజనం మోను ప్రకారంగా సక్రమంగా అందించాలని సూచించారు. విద్యార్థినిలతో ఎమ్మెల్యే శిరీష దేవి ముచ్చటించి, ఉపాధ్యాయులు

- తరువాయి 2లో..

# విలీన మండలాలతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలి

- ఏజెన్సీ ప్రాంతంలోని సమస్యలపై దృష్టి సారించండి
- పాడేరు జిల్లా కేంద్రంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాం
- మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసిన టిడిపి నాయకులు
- టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ శ్రీనివాస్
- ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** తూర్పు ఏజెన్సీ ప్రాంతంలోని విలీన మండలాలతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్, ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు నేతృత్వంలో తెలుగు తమ్ముళ్లు శుక్రవారం పలువురు మంత్రులను వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి, టిడిపి అధికార ప్రతినిధి టి.డి.జనార్ధన్ లను కలిసి ఏజెన్సీ ప్రాంత సమస్యలు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం విలీన మండలాలైన ఎటపాక, కూనవరం, చింతూరు, విఆర్.పురం మండలాలను పరిపాలనా సౌలభ్యం కోసం తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేశారని పేర్కొన్నారు. విలీన మండలాల ప్రజలు తమ తమ సమస్యలపై కాకినాడ జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 250 కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సి వచ్చేది. తరువాత కాలంలో వైసీపీ ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లాగా నూతన జిల్లా ఏర్పాటు చేసి పాడేరు జిల్లా కేంద్రంగా ప్రకటించి ఆయా మండలాలను అందులో విలీనం చేసింది.

ఈ నేపథ్యంలో ప్రజలు జిల్లా కేంద్రమైన పాడేరు వెళ్లాలంటే 350 కిలోమీటర్ల మేర ఎన్నో వ్యయప్రయాసలతో వెళ్లాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2022 సంవత్సరంలో విలీన మండలాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించి విలీన మండలాలను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాబట్టి విలీన మండలాల ప్రజల సమస్యలను గుర్తించి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయన్నారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనలో భాగంగా అంతర్గత రహదారులు, మంచినీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా ఇతరత్రా సమస్యలపై కూడా దృష్టి సారించి తక్షణమే పరిష్కరించాలని కోరారు. దాంతో ప్రత్యేక జిల్లా కేంద్రం ఏర్పాటు, ఏజెన్సీ ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆయా మంత్రులను కలిసిన వారిలో ఎటపాక సొసైటీ ప్రెసిడెంట్ మాచినేని రాజేష్, మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు, అరకు పార్లమెంట్ కార్యదర్శి పెనుబల్లి సాయిబాబు, రైతు అధికార ప్రతినిధి చంద్ర రఘుబాబు, పసుపులేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న భక్తుల సౌకర్యాల కల్పనే లక్ష్యం

- డిప్యూటీ కమిషనర్ చక్రధరరావు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** కోనసీమతిరుమలవాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాలు కల్పనే లక్ష్యంగా పనులు చేస్తున్నామని ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు అన్నారు. ఆయన డిఈ ఉదయ్ కుమార్, కాబోయే చైర్మన్ ముదునూరి వెంకట్‌రాజుతో కలిసి ఆలయం వద్ద జరుగుతున్న పనులను శుక్రవారం పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న కంపార్ట్మెంట్లు, క్యూ కాంప్లెక్స్ ల ఏర్పాట్ల పనులను అలాగే క్యూలైన్ల వద్ద టాయిలెట్ల ఏర్పాటు క్యూలైన్లలో ఏర్పాటుచేసిన ఫ్యాన్లు, కూలర్లను అలాగే రావులపాలెం వద్ద నిర్మిస్తున్న స్వాగత ద్వారాన్ని (ఆర్చ్ గేట్) పనులను సైతం పర్యవేక్షించారు. భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్ లలో అదనంగా నూతన ఫ్యాన్ లను మరియు కూలర్లను ఏర్పాటు చేసారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ఎవరికైనా చికిత్స అందించాల్సి వస్తే మెడికల్ క్యాంపులో అదనంగా బెడ్‌లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

# మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగి లొంగిపోయిన మావో పార్టీ సభ్యురాలు కొవ్వసి దేవి

- వివరాలు వెల్లడించిన ఓఎస్‌డి జగదీష్ ఆడహళ్లి



**ఎటపాక, మేజర్ న్యూస్ :** మావోయిస్టు సిద్ధాంతాలకు విసిగిపోయి మావో పార్టీ సభ్యురాలు కొవ్వసి దేవి (సుమిత్ర) చింతూరు ఓఎస్‌డి జగదీష్ హడాహల్లి ఎదుట లొంగిపోవడం జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎటపాక పోలీస్ స్టేషన్లో ఎటపాక సీఐ యం.కన్నప్పరాజు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఓఎస్‌డి జగదీష్ ఆడహళ్ళి మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుకుమా జిల్లా గంగరాజుపాడు గ్రామానికి చెందిన కొవ్వాసి దేవి అలియాస్ సుమిత్ర 22 ఏళ్ల వయసులో మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షింపబడి దళంలో చేరింది అని, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో అనేక హింసాత్మక ఘటనలలో కొవ్వాసి దేవి పాలుపంచుకుందని ఆయన తెలిపారు. జనవరి 2024 లో ధర్మవరం సీఆర్పీఎఫ్ క్యాంపు, అలాగే జీరగుడా సీఆర్పీఎఫ్ క్యాంపులపై ఎటాక్‌లలో దేవి పాల్గొన్నడం జరిగింది అని, గత కొంతకాలంగా మావోయిస్టు పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలతో విసుకు చెంది జనజీవన స్రవంతిలో కలిసేందుకు మావోయిస్టు పార్టీ సభ్యురాలు కొవ్వసి దేవి ముందుకు రావడం జరిగింది అని, ప్రభుత్వం చెప్పట్టిన పలు కార్యక్రమాలకు ఆకర్షించబడి లొంగిపోవడం జరిగిందన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు వారిపై ఉన్న రివార్డు లక్ష రూపాయలను అందజేస్తామని అదేవిధంగా వారి పునరావాసానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తుందని ఓఎస్‌డి తెలిపారు. మావోయిస్టు ఉద్యమం బలహీనమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోతే ప్రభుత్వం ద్వారా వారికి తగిన సౌకర్యాలు అందజేస్తామని ఓఎస్డి జగదీష్ హడహల్లి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ చేతన్ బీఆర్, 141 బెటాలియన్ ఇనస్పెక్టర్ టివి సుబ్బయ్య, 212 బెటాలియన్ సుబేధర్ మేజర్ ఎస్బి సింగ్, ఎటపాక సర్కిల్ ఇనస్పెక్టర్ కన్నపరాజు, ఎస్సై అప్పలరాజు, పోలీసు, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ తోటలు రైతులకు అధిక లాభాన్నిస్తున్నాయి ...

మొదటిపేజీ తరువాయి

పంటగా నిలుస్తోంది. గండేపల్లి మండలంలోని రైతులు పామ్ ఆయిల్ సాగులో అందరికంటే ముందు వరుసలో ఉంటారని, పామ్ ఆయిల్ ఇక్కడనుండే పంటలు వేయడం ప్రారంభించడం జరిగిందని ఇక్కడి రైతులు పామ్ ఆయిల్ పంట సాగు చేయటంలో శాస్త్రవేత్తలు వంటివారు అని, నీటిసదుపాయాలు తక్కువగా ఉన్నా పంట దిగుబడి ఏవిధంగా అత్యధికంగా తీయాలో వారికి బాగా తెలుసునని అని తెలిపారు. పతంజలి ప్లాంటేషన్ విభాగాధిపతి వి పట్టాభిరామి రెడ్డి మాట్లాడుతూగండేపల్లి మండలంలో దాదాపుగా ప్రతి ఊరికి ఒక గెలలు సేకరణ కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు అతి దగ్గరగా కొనుగోలు కేంద్రాలు ఉండేట్లు చర్యలు తీసుకొని ఉన్నామని, రైతులకు సేవ చేయటంలో పతంజలి సంస్థ యాజమాన్యం ఎన్ని ఆర్థిక సవాళ్లు ఎదురైనా ముందుకే సాగుతొందని తెలియజేశారు. నూనె గింజల పంటలు అన్నింటి కంటే ఆయిల్ పామ్ పంట నుండే అత్యధిక దిగుబడి వస్తుందని చెప్పారు. ఆయిల్ పామ్ పంట ద్వారా అటు రైతులు, ఇటు కౌలురైతులు సుస్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా ఏపీ ఎమ్ ఐ పి డి జీవీ వి వరప్రసాద్ ప్రసంగిస్తూ గండేపల్లి మండలం పామ్ ఆయిల్ సాగుకు అత్యంత అనుకూలంగా ఉంటుందని, రైతులు ఈ పంటను సాగు చేయటంలో డ్రిప్ పద్ధతి ద్వారా నీరు మరియు ఎరువులు అందించే విదంగా చెస్తే అత్యధిక దిగుబడి సాధించడం సులభం అని తెలిపారు. ప్రభుత్వం డ్రిప్ పరికరాలపై రాయితీలు ఇస్తోందని సవివరంగా తెలిపారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి విజయలక్ష్మి మాట్లాడుతూ, పామ్ ఆయిల్ సాగులో గండేపల్లి మండలం అగ్రగామిగా ఉంది అని, మండలంలో సుమారుగా 5700 హెక్టార్లలో పామ్ ఆయిల్ సాగులో ఉన్నదని తెలిపారు. ప్రభుత్వం క్రొత్తగా పంట వేసిన రైతులకు పతంజలి కంపెనీ ద్వారా ఉచితంగా మొక్కలు ఇస్తోందని తద్వారా రైతుకు మొక్కలు రూపేణా హెక్టారుకు 29000, ఎరువులు రూపంలో మొదటి నాలుగు సంవత్సరాలకు 21000 మరియు అంతర పంటల రూపంలో మరియొక 21000 అందచేస్తోందని తెలియజేశారు. దీనికి ముందుగా కళ్యాణ మండపం ఎదురుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పామ్ ఆయిల్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, వైస్ ఎంపీపీ కుంచే రాజా, సీనియర్ నేతలు మరిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, మురారి గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్ కుమార్ సుంకవిల్లి రాజు జగ్గంపేట వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్. జగ్గంపేట ఉద్యాన అధికారిని ఏ శ్రీవల్లి గండేపల్లి ఎండిఓ చంద్రరావు గండేపల్లి ఎంపీపీ చలగల్ల దొరబాబు వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్, పతంజలి సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్ వీర్రాజు, ఫీల్డ్ ఆఫీసర్ టీవీఎస్ మణింద్రా క్లస్టర్ ఇంచార్జ్ వి నరేశ్ ఫీల్డ్ సూపర్వైజర్ బి దుర్గా ప్రసాద్ పతంజలి సంస్థ సిబ్బంది, ఉద్యానశాఖ, వ్యవసాయశాఖ సిబ్బంది మరియుఅధిక సంఖ్యలో పామాయిల్ రైతులు పాల్గొన్నారు.

# రోగులకు సరఫరా చేసే ఆహారంపై అసంతృప్తి

మొదటిపేజీ తరువాయి

పాఠాలు చెప్పే విధానాన్ని పరిశీలించారు. అలాగే పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు పట్ల శ్రద్ధ వహిస్తూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కాచి, చల్లార్చిన నీటిని అందించాలని సూచించారు. కాగా రంపచోడవరం మండలం రంప పంచాయతీ పరిధిలోని పందిరిమామిడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఉచిత గ్యాస్ పథకం, తల్లికి వందనం ఇలా పలు పథకాలు వారికి అందుతున్న తీరుపై ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, ఏఎంసి వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ వై.నిరంజనీదేవి, బాపన్న దొర, చోటు, సింహాచలం,జి చిన్న బాబు, పండా చెల్లన్న దొర, వెంకన్న దొర, సురేష్, గణపతి, రమణ, జనసేన పార్టీ నాయకులు పాపోలు శ్రీనివాసరావు, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ శాగంటి రాజారావు ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి







జగ్గంపేట, మేజర్ న్యూస్ : కామ్రేడ్ శాగంటి రాజారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేటలో శుక్రవారం స్టాలిన్ భావనందు కామ్రేడ్ శాగంటి రాజారావు 4వ వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా స్టాలిన్ భవన్ నుండి ర్యాలీ జేవియర్,ఆర్టీసీ కాంప్లెక్స్, కాకినాడ మెయిన్ రోడ్డు మీదుగా అరుణోదయ కళాకారులతో ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట స్టాలిన్ భవన్లో న్యూ డెమోక్రసీ పెద్దాపురం డివిజన్ కార్యదర్శి వి.చిట్టిబాబు ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు,అఖిల భారత రైతూ కూలి సంగమ్ (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు,వృత్తి విప్లవ కారుడు ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ యస్.రాజారావు 4వ వర్ధంతి సందర్భంగా అధ్యక్షన సభ ఘనంగా నిర్వహించారు. స్టాలిన్ భవన్ లోని స్థూపం వద్ద వద్దఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఈ సమాజాన్ని సామ్రాజవదులు, పెట్టుబడిదారులు,ఈ దేశాన్ని,ప్రజలను దొసుకున్నంత వరకు,ఆకలి బాధలు ఉన్నాంత వరకు ప్రజాపోరాటాలు వుంటాయన్నారు. అందులో భాగంగా కామ్రేడ్ ఎస్. రాజారావు ముందున్నారన్నారు. ఆయన ఆలోచన విధానం ప్రతిఘటన రైతూ, కూలీలు ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలు చేయాలిన్నారు.అప్పుడే కామ్రేడ్ రాజారావు ఆశయాలు నెరవేరుతయన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు యస్.లక్ష్మి, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు పి.విజయ, ఏఐకేఎంఎస్ డివిజన్ కమిటీ సభ్యులు కె.బాబు రావు, ఎన్.వరద రాజు, బిల్డింగ్స్ వర్క్స్ యూనియన్ స్టేట్ కమిటీ సభ్యులు కారుకొండ శ్రీను, మొరుకుర్తి రాజు, అరుణోదయ ధర్మ రెడ్డి, సుగ్గిరెడ్డి, పిడిఎస్ యూ డివిజన్ అధ్యక్షులు వి.మయూరి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన విద్యార్థి ఎనేబుల్మెంట్ కార్యక్రమం



గండేపల్లి, మేజర్ న్యూస్ : సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డు వారి సౌరధ్యం లో స్టూడెంట్ ఎనేబుల్మెంట్ ప్రోగ్రాం ఫ్రంట్ ఎండ్ వెబ్ డెవలపర్ మీద విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్కు విశేష సేవలు అందిస్తున్న మీనాక్షి వ్యాస్ మరియు లలిత భంగారే ఆన్లైన్లో రిసోర్స్ పర్సన్గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన రెండవ సంవత్సరం విద్యార్థులు సుమారు 150 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జూలై 21 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు 5 రోజులు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు జరిగింది. ఈ 5 రోజుల పాటు హెచ్.టి. యం.ఎల్–ది లాంగ్వేజ్, సి.ఎస్.ఎస్ 3 మరియు జావా స్క్రిప్ట్ అనే అంశాల మీద విద్యార్థి ఎనేబుల్మెంట్ ప్రోగ్రాం జరిగిందని, విద్యార్థులు ఈ అంశాలు ఉపయోగించి వెబ్ బేస్డ్ అప్లికేషన్స్ డిజైన్ చేయడం చక్కగా నేర్చుకున్నారని సి.ఎస్.ఇ విభాగాధిపతి డా.టి.సుధా రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సెలర్ డా.యం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సెలర్ డా. యం. బి.శ్రీనివాస్, ప్రొ. వైస్ ఛాన్సెలర్ అకాడమిక్స్ డా. ఎస్. రమాశ్రీ, ప్రో. వైస్–ఛాన్సలర్ ఇంజనీరింగ్ అండ్ సైన్సెస్ డా.ఎ రమేష్, రిజిస్ట్రార్ డా.జి.సురేష్, అసోసియేట్ డీన్ స్కూల్ అఫ్ ఇంజనీరింగ్ డా. ఎమ్.వి.రాజేష్,డిప్యూటీ విభాగాధిపతి డా. కె.చంద్ర శేఖర్, కోఆర్డినేటర్ జి.లక్ష్మి క్రాంతి మరియు సి.ఎస్.ఇ డిపార్ట్మెంట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# చారిత్రక పెద్దాపురం గౌరవం కాపాడాలి

– రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు




పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : చారిత్రక పెద్దాపురం గౌరవం కాపాడాలని, బాధితురాలికి రక్షణ కల్పించాలని, వ్యభిచారాన్ని పెద్దాపురంలో పూర్తి స్థాయిలో రూపుమాపాలని, బాధితులకు ప్రభుత్వ ఉపాధి కల్పించాలని, పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దాపురం పట్టణంలోని స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సిపిఎం పార్టీ పెద్దాపురం మండల కమిటి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడుతూ పెద్దాపురం పట్టణానికి పెద్దాపురం పట్టు, పాండవుల మెట్ట, వంటి చారిత్రక అంశాలు ఉన్నాయని దానిని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని, వక్తలు తెలిపారు. వ్యభిచారం జరుగుతున్న కేంద్రాలను గుర్తించి 24 గంటలు పోలీసులు గస్తి ఏర్పాటు చేయాలని, ఇటీవల వెలుగు చూసిన ఘటనలో బాధితురాలికి రక్షణ కల్పించాలని, ఈ ఘటనపై సిట్తో గాని, సిట్టింగ్ జడ్జితో గాని విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని, పెద్దాపురం చరిత్రను కాపాడటానికి రాజకీయ నాయకులు, అధికారులు, పోలీసులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నీలపాల సూరిబాబు, శ్రామిక మహిళా నేత దాడి బేబి, సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు జోశ్యుల కృష్ణబాబు, కౌన్సిలర్ విజ్జపు రాజేశేఖర్, కోఆప్షన్ సభ్యులు రఫి, సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, సిరపురపు శ్రీనివాస్, దారపురెడ్డి కృష్ణ, పలువురు వక్తలు, పలు స్వచ్చంద సంస్థల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "ఆప్లైడ్ రోబోటిక్స్ : బ్యాటిల్ బాట్ ఎడిషన్" వర్క్షాప్



గండేపల్లి, మేజర్ న్యూస్ : ఇనోవేటివ్ మేకర్స్ అండ్ ఇంజినీయర్స్ క్లబ్ ఆధ్వర్య ంలో ఆదిత్య యూని వర్సిటీ, సురంపాలెంలో మూడు రోజుల పాటు "అప్లైడ్ రోబోటిక్స్: బ్యాటిల్ బాట్ ఎడిషన్" వర్క్షా ప్ను ఘనంగా నిర్వహించారు. ఈ వర్క్షాప్కు బెంగళూరు నుండి శ్రీ ఆరుబింద మహారాణా ప్రాధాన్య వనరుల వ్యక్తిగా హాజరై, రోబోటిక్స్ రంగంలో తన అనుభవంతో పాటు జాతీయ స్థాయిలో గెలిచిన అనేక పురస్కారాలతో విద్యార్థులకు 8 కిలోల బాట్ డిజైన్, కంట్రోల్ సిస్టమ్లు మరియు బ్యాటిల్ బాట్ పోటీల కోసం అవసరమైన సాంకేతిక విషయాలను వివరిస్తూ మార్గదర్శనం చేశారు. ప్రాక్టికల్ సెషన్లు, లైవ్ డెమోస్ట్రేషన్లు మరియు టీమ్ ఆధారిత ప్రాజెక్టులతో మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ వర్క్షాప్లో విద్యార్థులు రోబోటిక్స్ అంశాలను అనుభవపూర్వకంగా తెలుసుకునే అవకాశం పొందారు. రోబో నిర్మాణం నుండి పోరాట సాంకేతికతల వరకు ప్రతీ అంశాన్ని నేర్చుకునేలా కార్యక్రమాన్ని రూపొందించారు. విద్యా ప్రతినిధులు మాట్లాడుతూ, "ఇలాంటి వర్క్షాప్లు విద్యార్థుల సృజనాత్మకతను పెంచడమే కాకుండా, వారి ప్రతిభను ఆధునిక సాంకేతిక రంగంలో అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లడం కోసం ఉత్తమ వేదికగా నిలుస్తాయి" అని తెలిపారు

## 11 మంది శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై బౌండ్ ఓవర్ కేసు నమోదు

– సీఐ వైఆర్కే.శ్రీనివాస్



గండేపల్లి, మేజర్ న్యూస్ : గండేపల్లి గ్రామంలో తరచుగా గొడవలు పడుతున్న పక్క ప్రక్క వారు మొత్తం 6 మందిని, ఎర్రంపాలెంకు చెందిన ఒక వ్యక్తిని భార్యను అనుమానంతో వేధించు చూసి చున్నందుకు, నాయకంపల్లి కోటపాడు మార్గంలో కమర్షియల్ సెక్స్ వర్క్ కు ప్రోత్సాహం ఇస్తున్నందున మండల మెజిస్ట్రేట్ గండేపల్లి మండలం వారి వద్ద సత్ప్రవర్తన కోసం బైండ్ ఓవర్ చేయడం జరిగింది.సురంపాలెం వ్యక్తిని మహిళకు మెసేజ్ పెట్టినందుకు, గంజాయి పెడలర్స్ ఇద్దరిని జగ్గంపేట మండల మెజిస్ట్రేట్ జగ్గంపేట వారి వద్ద ప్రొడ్యూస్ చేసి సత్ప్రవర్తన కొరకు బౌండ్ ఓవర్ చేయడం జరిగిందని జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి సన్నిధిలో తహశీల్దార్ వెంకటలక్ష్మీ ప్రత్యేక పూజలు



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని శుక్రవారం పెద్దాపురం తహశీల్దార్ సి హెచ్.వెంకటలక్ష్మీ శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

# పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుండి ఏలేరు రిజర్వాయర్‌లోకి నీటిని విడుదల చేసిన జగ్గంపేట, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** రామవరం వద్దగల పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పేజ్ టు నుండి ఏలేరు రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేసేందుకు ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట, ప్రత్తిపాడు శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ ఎం శ్రీనివాసరావు హాజరయ్యారు. వారికి ఇరిగేషన్ అధికారులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి ఏలేరు రిజర్వాయర్ లోకి లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేశారు. అనంతరం గంగమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఏలేరు రిజర్వాయర్ లోకి నీటిని నింపేందుకు గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటుచేసిన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుండి నీటిని విడుదల చేసామని ఈరోజు ఏలేరు రిజర్వాయర్ చూసుకుంటే పది టీఎంసీల నీరు మాత్రమే ఉందని దీనివల్ల రాబోయే రోజుల్లో ఆయకట్టు రైతులకు ఇబ్బంది కలుగుతుందని ఈరోజు మేమందరం కలిసి నీటిని విడుదల చేశామని ముఖ్యంగా ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఏర్పడిన తర్వాత చైర్మన్, వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొదటి కార్యక్రమం అన్నారు. ప్రాజెక్టులోకి వచ్చే నీరు 500 క్యూసెక్కులు రావాల్సి ఉండగా 2200 క్యూసెక్కులు వస్తుందని పది రోజులుగా 900 క్యూసెక్కుల నీరు బయటికి పంపుతున్నారని నాట్లు వేయడం మొదలుపెట్టారు. కాబట్టి 12 వందల క్యూసెక్కుల నీటిని వదలాలని దానివల్ల థాలాండ్ వరకు నీరు వెళ్లే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఏలేరు ఆయకట్టులోని కాలవలను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసుకుని రాబోయే రోజుల్లో రెండు పంటలకు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని నీటి సామర్థ్యం పెంచేందుకు పురుషోత్తపట్నం నుండి ఆరు టీఎంసీలు నీటిని లిఫ్ట్ చేసేందుకు కూడా ఏర్పాటు చేస్తున్నామని నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఊట ఆది విష్ణు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్తకొండ బాబు, బిజెపి ఇన్చార్జ్ దాట్ల కృష్ణ వర్మ, అడబాల వెంకటేశ్వరరావు, వీరం రెడ్డి కాశి బాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, భూపాలపట్నం ప్రసాద్, పాఠం శెట్టి రవి, నీలం శ్రీను, కుర్ల చినబాబు, శ్రీనివాసులు, ప్రసాద రావు, ఉమాదేవి,నవీన్ సంతోష్, రజనీకాంత్ జగంపేట, ప్రత్తిపాడు, పెద్దాపురం, పిఠాపురం నియోజకవర్గాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులకు గుర్తింపు కార్డులు

– పిఠాపురం కోర్టు ప్రాంగణంలో రిజిస్ట్రేషన్ కేంద్రం

– 12 అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** అసంఘటిత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు పిఠాపురం కోర్టుల ప్రాంగణంలో శనివారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతున్నట్లు 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి తెలిపారు. కోర్టు హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు రూపొందించిన అసంఘటిత కార్మికుల పథకం అమలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ, మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో పిఠాపురం కోర్టుల ఆవరణలో లేబర్ ఆఫీసర్ వారు ఏర్పాటు చేస్తున్న రిజిస్ట్రేషన్ కేంద్రం నందు నియోజవర్గంలో గల అసంఘటిత కార్మికుల ందరూ వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకుని కార్డు పొందగలరన్నారు. ఈ కార్డు ద్వారా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంపూర్ణ సామాజి క భద్రత, యూఏఎన్ నెంబర్‌తో కూడిన గుర్తింపు కార్డు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పొందుట, ప్రమాదవశాత్తు మరణించినా, లేదా



అంగవైకల్యం సంభవించినా కార్మికులకు రెండు లక్షల బీమా నగదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు, నమోదు ప్రక్రియ జరుగుతుందని, ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అసంపూర్తిగా ఆగిపోయిన రహదారులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం

– టిడిపి అధ్యక్షులు పెద్దిరాజు




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని పనులు ప్రారంభించి అసంపూర్తిగా ఆగిపోయిన పలుహదారులనుత్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ శుక్రవారం పాడేరులో జిల్లా కలెక్టర్‌కు మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు వినతి పత్రం అందజేశారు. రాజవొమ్మంగి పంచాయితీకి చెంది శాంతి నగరం నుండి వయ్యాడ బోరుగుపల్లి రోడ్డు,లోదొడ్డి పంచాయతీలోని లోదొడ్డి నుంచి పూదేడు, పాకవెల్తి రోడ్డు, డి మల్లవరం రోడ్డు, మంజవర్పపాడు రోడ్డు, బడదనాంపల్లి పంచాయతీ అమ్మిరేకులు, కిమ్మలగెడ్డ, కొత్తవీధి వరకు రహదారులు మంజూరై అసంపూర్తిగా ఆగిపోయినట్లు తెలిపారు. నిధులు మంజూరు అయ్యి మెటల్స్ వేసి వదిలేయడంతో రాళ్ళు పైకి లేచి పోవడంతోవాహనదారులు, బాటసారులు ఈ రోడ్ల వెంబడి వెళుతూ ప్రమాదాలకు గురవుతున్నారని, అసంతృప్తిగా ఆగిపోయిన రోడ్లకు నిధులు మంజూరు చేయాలని పెద్దిరాజుకోరారు. అలానే రాజవొమ్మంగి మండలం శాంతి నగరంలో వేసిన సిసి రోడ్డుకు నిధులు మంజూరు కాలేదని తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దృష్టికి ఆయన తీసుకెళ్లారు అలానే రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉపాధ్యాయులు కొరత, హైస్కూల్ ప్లేస్‌లో లెక్చరర్స్ కొరత తీవ్రంగా ఉందని తెలిపారు అలానే నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించేస్థానిక పిహెచ్సి,ఏకలవ్య పాఠశాలకు వెళ్ళే ప్రధాన రహదారి గుంతల మయమయిందని, ఏకలవ్య పాఠశాలలో శుద్ధ నీరు వల్ల విద్యార్థులు రోగాల బారినపడుతున్నారని, పాఠశాలకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు పంటపొలాల్లో వెళుతుడంతో రైతులు ఇబ్బందులు ఎదురుకొని పంట నష్టపోతున్నారని దీనికి శాస్వత పరిష్కారం చూపాలని,రాజవొమ్మంగిలో పలు చోట్ల కరెంట్ స్తంభాలు శిథిలావస్థకు చేరాయని వాటి స్థానంలో కొత్త స్థంభాలు వేయాలని, రాజవొమ్మంగి సచివాలయంకు కరెంట్ లైన్ మేన్ కొరత తీర్చాలని, అలాగే మండలంలోని పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని కలెక్టర్ కు సమర్పించారు. జిల్లా కలెక్టర్ సమస్యలు పట్ల సానుకూలంగా స్పందించినట్లు పెద్దిరాజు తెలిపారు.

# హెచ్‌బిసాగ్ వ్యాక్సినేషన్ వేసిన వైద్య సిబ్బంది



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి నందు గురువారం లింక్ ఆర్ట్ ప్లస్ సెంటర్‌లో సిహెచ్‌సి సూపరింటె ండెంట్ డా.ఉమ మహేశ్వరి జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టిబి ఆఫీసర్ (డిఎల్ఎటిఓ) డా.ఐ.ప్రభా కర్‌ల ఆధ్వర్యంలో హెచ్‌ఐవి మందులు వాడుతున్నవారికి హెచ్‌బిసాగ్ రాకుండా వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 303 మందికి వాక్సినేషన్ వేయడం జరిగింది. డా.రత్నమణి, సిపిఎం బాలాజి, డిసి బుజ్జిబాబు, ఎసిటి కౌన్సిలర్స్ ప్రసాద్, ఐసిటిసి కౌన్సిలర్స్ వి.శ్రీనివాసరావు, షేర్ ఇండియా చంద్రమౌళి, ఆర్ట్ స్టాఫ్ కె.జ్యోతి, ఎన్‌వి.రమణ, ఐసిటిసి ఎల్‌టి శ్రీనుబాబు, రవి,ఎస్ఎస్‌కెస్టాఫ్ మహాలక్ష్మి,రోజా,వసంత,తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ పక్క బిల్డింగ్ ఏర్పాటు చేయాలి

– బహుజన్ సమాజ్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు డిమాండ్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేటలో 2018 వ సంవత్సరంలో జగ్గంపేటలో ఐటిఐ కాలేజ్ ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుండి తాత్కాలికంగా జగ్గంపేట జూనియర్ కాలేజీకి సంబంధించి నటువంటి కొన్ని గదులను ఐటిఐ కాలేజీకి కేటాయించడం జరిగింది. అయితే ఏవైతే గదులను కేటాయించారు. ఈ వర్షాకాలంలో ఆ గదులు వర్షంతో పాడైనటువంటి పరిస్థితి ఉంది ఎప్పుడో కట్టినటువంటి ఆ షెడ్డు పూర్తిగా శిథిల అవస్థకు వచ్చింది ఏదైనా ఈ వర్షాకాలంలో ఈ తుఫానులకు పూర్తిగా నీరు గదిలోకి వచ్చే పరిస్థితి ఉంది అది కాకుండా పడిపోయే పరిస్థితికి వచ్చింది కాబట్టి అధికారులు నాయకులు ఈ ఐటిఐ కాలేజీ పై దృష్టి ఉంచి ఎప్పటికైనా పక్క బిల్డింగ్ నిర్మించాలని అలాగే అక్కడ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయడానికి కూడా చోటు లేకుండా ఏవైతే క్లాసులు జరుగుచున్నవో అక్కడే కూర్చుని తినే పరిస్థితి ఉంది అలాగే బాత్రూమ్స్ గాని వాష్రూమ్స్ గాని లేడీ టీచర్లకు కనీసం బాత్రూమ్స్ కూడా లేనటువంటి పరిస్థితి. ఈ జగ్గంపేట ఐటిఐ కాలేజీలో కనబడుతోంది దీనిపై వెంటనే అధికారులు గానీ నాయకులు ఎటువంటి వాటిపై దృష్టిఉంచి అభివృద్ధి పదంలో నడిపించాలని లేనిపక్షంలో దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని జగ్గంపేట నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

# నీట మునిగిన పంట చేలు పరిశీలించిన తహసీల్దార్, ఎంపీడీవోలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు అగ్రహారం గ్రామం నందు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వల్ల కురిసిన నీరు చేపల చెరువుల వల్ల రొయ్యల చెరువుల మల్ల బయటకు వెళ్ళక వరిచేలు ముంపుకు గురయ్యాయి. ఈ విషయం తెలిసిన పెరవలి ఎమ్మార్వో కే నిరంజన్ ఎంపీడీవో కేయూఆర్ఎల్ పద్మజ లు జూలై 25 వ తేది శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు తమ కష్టాలను అధికారులకు విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన తహసిల్దార్ కే నిరంజన్ వెంటనే చర్యలు తీసుకుని నీట మునిగిన పంట పొలాల నుండి నీరు వెళ్ళుటకు మురికి బోది మరియు చెరువులలో ఉన్న చెత్త చెదారం మరియు గుర్రపు డెక్కలను వెంటనే శుభ్రం చేయించాలని ఆదేశించారు. అధికారుల ఆదేశాలతో వెంటనే పనులు మొదలు పెట్టడంపై రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# మనసు ఉన్న మారాజు



- ప్రజల గుండెల్లో చెరగని ముద్ర మంత్రి సుభాష్
- మానవత్వనికి నిలువెత్తు రూపం
- బడుగు, బలహీనలు, పేదల పాలిట పెన్నిధి
- తెలుగుదేశం గౌరవాన్ని ఎలుగెత్తి చాటిన నేత
- మంత్రిగా డే టూ డే మానిటరింగ్
- ప్రజల వెన్నంటి ఉండి సుపరిపాలన అందించిన మంత్రి సుభాష్



నిండు ఆకాశమంత మనసు ఉన్న రాజువయ్యా.. పండు వెన్నెల లాంటి చల్లని చూపుల రేడు వయ్యా.. అంటూ మంచి మనిషి యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ రాశారో ఓ సినీ కవి..ఈ మాటలు కరెక్టుగా మన మంత్రి సుభాష్ కు సరిపోలుతుంది అనడం అతిశయోక్తి కాదేమో.. ఎందుకంటే మానవతా విలువలే ప్రామాణికంగా.. కుల..మత.. వర్గ ప్రాంతాల భేదాలు లేకుండా ఆపద అంటే ఆదుకోవడం.. కష్టం అంటే కరిగిపోవడం.. తనను నమ్ముకున్న ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపన పడుతూ.. అలుపెరగని నిత్యా శ్రామికునిలా... ఓర్పు సహానానికి మారుపేరులా.. కష్టకాలంలో ఉన్న వారిపట్ల.. ఆపద్బాంధవుడిలా.. పేదల పెన్నిధిగా అన్నిటినీ మించి తండ్రిని మించిన తనయుడిగా.. "సేవే సత్యం.. సేవే నిత్యం" అని పరితపిస్తూ అందరి ఆత్మీయుడిగా.. బంధువులా.. తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నా మన అమాత్యులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌పై అందించిన ప్రత్యేక కథనం....

**ఉభయ గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

నిండు ఆకాశమంత మనసు ఉన్న రాజువయ్యా.. పండు వెన్నెల లాంటి చల్లని చూపుల రేడు వయ్యా.. అంటూ మంచి మనిషి యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ రాశారో ఓ సినీ కవి..ఈ మాటలు కరెక్టుగా మన మంత్రి సుభాష్ కు సరిపోలుతుంది అనడం అతిశయోక్తి కాదేమో.. ఎందుకంటే మానవతా విలువలే ప్రామాణికంగా.. కుల..మత.. వర్గ ప్రాంతాల భేదాలు లేకుండా ఆపద అంటే ఆదుకోవడం.. కష్టం అంటే కరిగిపోవడం.. తనను నమ్ముకున్న ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపన పడుతూ.. అలుపెరగని నిత్యా శ్రామికునిలా... ఓర్పు సహానానికి మారుపేరులా.. కష్టకాలంలో ఉన్న వారిపట్ల.. ఆపద్బాంధవుడిలా.. పేదల పెన్నిధిగా అన్నిటినీ మించి తండ్రిని మించిన తనయుడిగా.. "సేవే సత్యం.. సేవే నిత్యం" అని పరితపిస్తూ అందరి ఆత్మీయుడిగా.. బంధువులా.. తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నారు మన అమాత్యులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. ఒకపక్క రాష్ట్ర మంత్రిగా.. కృష్ణా జిల్లాకు ఇన్చార్జి మంత్రిగానే కాకుండా.. రామచంద్రపురం నియోజవర్గం ప్రజా ప్రతినిధిగా ప్రభుత్వ అధికార అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూనే.. మరోపక్క తనపై కొండంత అభిమానం.. ప్రేమ చూపించి గుండెల్లో పెట్టుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజానీకానికి నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవలో తరిస్తున్నారు మన మంత్రి సుభాష్. మీ సేవ కోసమే నా జీవితం.. అంటూ కుటుంబ సభ్యులను సైతం సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు చేసి ప్రజా రంజక పాలన అందిస్తున్నారు. రాజకీయాలకు కొత్తయినా సేవా రంగంలో మాత్రం గత 20 సంవత్సరాలుగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేయటంలో ఆయనది అందె వేసిన చేయి. కష్టం విలువ తెలిసిన మనిషిగా.. సాటివారికి సహాయపడాలనే ఉన్నత ఆశయంతో నియోజకవర్గంలో పేదలు, వృద్ధులు, వితంతువులు, నిరుద్యోగులు, మహిళలు కోసం మానవత్వంతో అనేక సామాజిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరివాడుగా నిలిచారు. నిత్యం పలు సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూనే.. ఇటీవల సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి వివరించే పనిలో భాగంగా కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో కనీసం ఇల్లు కూడా లేని సుందరపల్లి జ్యోతి అనే నిరుపేద మహిళ ధీనగాథ విని చలించిపోయారు. భర్త శేషారావు ఇటీవల బతుకు బారమై తనువు చాలించాడు. ఇద్దరు ఆడ పిల్లలు సుందరపల్లి సత్య, అనూషలతో నిలువ నీడ, గూడు లేని ఆ కుటుంబాన్ని చూసి మానవత్వంతో చలించి పోయారు.మారుఆలోచించకుండా అమ్మా..నీకు ఇల్లునే కట్టిస్తాను.. పిల్లలకు ఉద్యోగ,ఉపాధి చూపిస్తాను... రెండు నెలల్లో ఇంటి నిర్మాణం పూర్తయ్యాలా చర్యలు తీసుకుంటా.. అంతవరకు బయట ఏదైనా అద్దె ఇంట్లో ఉండండి.. దానికి అయ్యే అద్దె కూడా నేనే భ రిస్తాను అంటూ ఆ పేద మహిళల కుటుంబానికి కొండంత భరోసా కల్పించారు. ఇంటి నిర్మాణం పూర్తి అయ్యే వరకు సహాయకులుగా ఉండాలని స్థానిక నాయకులతో చెప్పారు. అంత గొప్ప మనసున్న మారాజు మంత్రి సుభాష్. తన దైనందిన జీవితంలో నిత్యం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. మంత్రిగా తనకొచ్చే జీతంతో పాటు లక్షలాది రూపాయల తన సొంత నిధులను వెచ్చించి రామచంద్రపురం నియోజవర్గంలో సుమారు 31 పైగా జాబ్ మేళాలు, మహిళలకు ఉచిత కుట్టు మిషన్, బ్యూటీషియన్ కోర్సులు, జ్యూట్ బ్యాగ్ తయారీలో శిక్షణ, వృద్ధులకు ఆర్థిక సహాయం, వితంతువులకు వ్యక్తిగత సాయం, రుణ సదుపాయాలు, క్రీడల్లో రాణించే విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం, భక్తి పారవశ్య కార్యక్రమాలు సైతం ఏర్పాటుచేసి అన్ని వర్గాల ప్రజలందరి మన్ననలు పొందుకుంటున్నారు. గత జూన్ 17 న మంత్రి సుభాష్ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని పేదరికం వల్ల ఏ ఒక్కరి చదువు ఆగకూడదు అనే ఉన్నత ఆశయంతో ఎల్కేజీ నుంచి పీజీ వరకు ఉన్న 91 మంది తల్లిదండ్రులు లేని నిరుపేద కుటుంబాల విద్యార్థులను దత్తత తీసుకుని వారికి మంచి విద్యను అందించి,వారికి ఉద్యోగం వచ్చేవరకు ఫీజులు కట్టి, పెంచి పోషించే కార్యక్రమాన్ని కొంతమంది దాతల సహకారంతో భుజాన వేసుకున్నారు. ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, లాప్టాప్ లు పంపిణీ, పుస్తకాలు, డీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు ఉచితశిక్షణ కార్యక్రమాలు వంటివి నిరంతరంగా చేపడుతున్నారు. వారం వారం జాబ్ మేళా నిర్వహించి సుమారు 2300 మంది నిరుద్యోగులకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అలాగే తమ జాతిలో అట్టడుగున, దీనస్థితిలో ఉన్న నిరుపేదల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి శెట్టి బలిజ యాక్షన్ ఫోర్స్ (ఎస్ఏఎఫ్)ను స్థాపించి కోటి రూపాయలు బూరి విరాళం ఇచ్చిన గొప్ప మనసున్న నేత మంత్రి సుభాష్ ది. కుల మతాలకు అతీతంగా తమ సేవలను విస్తృతం చేస్తూ ఆయన తండ్రి గారి పేరున "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ను స్థాపించి పేద విద్యార్థులకు లాప్టాప్ లు, ఆర్థిక సహాయం అందిస్తూ విద్యను ప్రోత్సహిస్తు న్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముద్దుబిడ్డగా.. తనకు రాజకీయ జీవితం ఇచ్చిన రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రతి కుటుంబానికి పెద్దకొడుకుగా వ్యవహరిస్తూ నిరుపేదలు, నిరుద్యోగులు, వితంతువులు దివ్యాంగులు, వృద్ధులు, తల్లిదండ్రులు లేని అనాథలు పట్ల మంత్రి సుభాష్ చూపించే ప్రేమ, అభిమానం మాటల్లో వర్ణించలేనిది. మానవసేవే మాధవ సేవ అనే నినాదంతో కష్టకాలంలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. ప్రజలకు సేవ చేయడంలోనే పుణ్యం, పురుషార్థం అని నమ్మే మనిషి మంత్రి సుభాష్, ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం. కేవలం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన మాట తప్పకుండా ఎంతోమందికి ఆర్థికంగా సహాయం అందించారు.. అందిస్తూనే ఉన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ఏ కుటుంబంలో కష్టం వచ్చిన మా సుభాష్ అన్న ఉన్నారనే మనోధైర్యం, నమ్మకం ఉన్నారంటే ఆయన సేవాగుణం, దయాగుణం ఏమిటో అవగతం అవుతుంది. మాటలు రాని.. ఊహకు అందని మానవత్వం ఆయనది.. మనిషి రూపంలో జన్మించిన మహానుభావుడు మా సుభాష్ బాబు అంటూ ప్రజలు వేనోళ్ళ కీర్తిస్తున్నారు. కేవలం ఏడాదిలోనే రూ.125 కోట్లతో రామచంద్రపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత మంత్రి సుభాష్ కే దక్కుతుంది. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మంత్రి సుభాష్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని.. ఇంకా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనమూ కోరుకుందాం..











# పాఠశాలలో తొలిసారిగా నో బ్యాక్ బెంచ్





**– రావులపాడు హైస్కూల్లో విన్నూత ప్రయత్నం**

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** సాధారణంగా సరిగ్గా చదవని అల్లరి బాగా చేసేవాడిని బ్యాక్ బెంచ్‌లో కూర్చోబెట్టే ఆనవాయితీకి స్వస్తి చెప్పి ఆధునిక కాలంలో విన్నూతంగా ఆలోచిస్తున్నారు ఉపాధ్యాయులు. విద్యార్థులు కూర్చేనే బెంచిలు యూ ఆకారంలో అమార్చే పద్ధతి మొదలుపెట్టారు. గతంలో ఇదే తరహా క్లాసులు కేరళలో మొదటి ప్రయోగంగా చేపట్టగా అది మంచి రిజల్ట్ తీసుకొస్తే ఇటీవల కాలంలో తిరుపతి జిల్లాలో ఈ తరహా ప్రయోగం చేసి సక్సెస్ అయ్యారు. ఇక్కడ ఉపాధ్యాయులు దాన్ని ఆదర్శంగా తీసుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కానసీమ జిల్లా రావులపాలెం మండల పరిధిలోని రావులపాడు గ్రామంలో బ్యాక్ బెంచ్‌కి స్వస్తి చెప్పి యు ఆకారంలో బెంచీలను సెట్ చేసి అందరి విద్యార్థులు ముఖాలు స్పష్టంగా కనిపించేటట్టు తరగతిని నిర్వహించి బోధన చేపట్టారు ఇక్కడ ఉపాధ్యాయులు. ఈ విధానం ద్వారా బ్యాక్ బెంచ్ అనే విధానంకు స్వస్తి చెప్పి యు ఆకారంలో విద్యార్థులను సిట్టింగ్ ఏర్పాటు చేసి విద్యాబాధనను ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్నామని తద్వారా మంచి ఫలితాలు రాబడతామని దీంతో విద్యార్థులు మానసిక పరిస్థితిని తెలుసుకొని అందరితో సమానంగా పోటీపడి చదివేటట్లు విన్నూతు తరహా ప్రయోగం చేపట్టామని అక్కడ ప్రధాన ఉపాధ్యాయులు మధుసూదనరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ జిల్లాలో ప్రయోగాత్మకంగా యు ఆకారంలో సిట్టింగ్ ఏర్పాటు చేసి ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ తరహా విద్యాబాధన మంచి ఫలితాలను ఇస్తుంది అనడం ఏమాత్రం సందేహం లేదని మండల పరిధిలోని అన్ని పాఠశాలలో త్వరలోనే ఈ తరహా విద్యాబోధనకు ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట సత్యవతి బాబ్జి ఉపాధ్యాయులు కె.వి.శేఖర్, జి.వి.గిరి, జ్యోతిబాస్, సత్యవతి, శ్యామల, వీరవేణి, మేరీ జోన్స్, ఆంజనేయులు, సుజాత, వెంకటలక్ష్మి, గోపాలకృష్ణ, పద్మజ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యధిక కేసులు పరిష్కరించిన ఎస్సై రఘునాధరావుకు ఎస్పీ అభినందనలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఈనెల 5వ తేదీ శనివారం నిర్వహించిన మెగా జాతీయ లోక్‌అదాలత్ ద్వారా కాకినాడ జిల్లా జగ్గంపేట పోలీస్ స్టేషన్‌లోని 116 కేసులలో కక్షిదారులు, ఫిర్యాదుదారులు, ఇరు వర్గాల సభ్యులను సమన్వయం చేసుకుంటూ వారితో మాట్లాడి వారి యొక్క కేసులను లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా పరిష్కారానికి అత్యధిక స్థాయిలో కృషిచేసి కాకినాడ జిల్లాలో జగ్గంపేట ప్రథమం నిలవడంతో జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావును కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపిఎస్ అభినందించారు.

# పీ4 సర్వే వేగవంతం

**– ఎంపిడిఓ డి.శ్రీలలిత**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల పరిధిలో 23 గ్రామ పంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమం సర్వే వేగవంతంగా జరగడంతో పాటు ప్రతీ ఉద్యోగి 15 బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఎంపిడిఓ డి.శ్రీలలిత తెలిపారు. శుక్రవారం ఆమె తెలుపుతూ మండల పరిధిలో ఇప్పటివరకు 1740 పీ4 కుటుంబాలను గుర్తించడం జరిగిందని, వీటికి దత్తత కార్యమ్రం పూర్తి చేయడం జరుగుతుందని, అలాగే జిల్లా ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాలను పీ4 కుటుంబాల దత్తత కార్యక్రమం పూర్తి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట డిప్యూటి ఎంపిడిఓ జి.వి.శేఖరరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఇంటర్నేషనల్ కొలాబొరేటివ్ ప్రోగ్రామ్ మొదటి సంవత్సరం కౌన్సిలింగ్






**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె మరియు బిటిహెచ్ స్వీడన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ కొలాబొరేటివ్ ప్రోగ్రామ్ మొదటి సంవత్సరం కౌన్సిలింగ్ శుక్రవారం సెనేట్ హాలు నందు జరిగినది. ఈ కౌన్సిలింగ్ నిమిత్తం బిటిహెచ్ స్వీడన్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ప్రొ. వి.గురుదత్ స్వయంగా విచ్చేసి విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు.

ఈ కౌన్సిలింగ్‌లో బీటెక్-సిఎస్ఈ, సిఎస్ఈ (ఏఐఎంఎల్), ఈసిఈ బిటిహెచ్ స్వీడన్ ద్వారాను, ఈఈఈ యుఎన్ఐ, యుఎస్ఏ ద్వారా ప్రవేశాలు పొందేందుకు 70మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో అడ్మిషన్స్ పొందే విద్యార్థులకు ఏపి ఈఏపిసెట్ ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులతో కలిపి ఆగష్టు 4న తరగతులు ప్రారంభమవుతాయి. సిఎస్ఈ విభాగంలో 40 సీట్లకు గాను 28మందికి ప్రవేశాలు కల్పించగా మిగిలిన సీట్లకు రెండవ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. ఈ కార్యక్రమం రెక్టార్ ప్రొ.వి.వి.సుబ్బారావు, డైరెక్టర్, అడ్మిషన్స్ ప్రొ.కె.రాము, డైరెక్టర్, కార్పొరేట్, అలూమ్ని & ఇంటర్నేషనల్ రిలేషన్స్ ప్రొ.ఏ.స్వర్ణకుమారి మరియు యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్‌రావు ఆధ్వర్యంలో జరిగింది.

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అష్టలక్ష్మి పూజ మహోత్సవం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నుండి ఆగస్టు 23 వ తేదీ వరకు శ్రావణమాస అష్టలక్ష్మీ పూజా మహోత్సవములు అత్య ంత వైభవంగా జరుగనున్నాయి. ఆలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో ఆలయ ప్రధాన అర్చకులు వాడపల్లి పవన్ దీక్షితులు, పెద్దింటి కృష్ణశాస్త్రి ల ఆధ్వర్యంలో అష్టలక్ష్మీ కలశాలు ఏర్పాటు చేసి ప్రాణ ప్రతిష్ఠ చేసి శ్రావణమాసం నెల రోజులు ప్రతిరోజు సాయంత్రం భక్తుల గోత్రనామాలతో అష్టలక్ష్మీ అమ్మవార్లకు కుంకుమార్చన జరగనుంది.

ప్రతీ శుక్రవారం అమ్మవారిని విశేషంగా అలంకరించి సాయంత్రం6 గం.లకు మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహింపచేస్తారు. కావున భక్తులందరూ శ్రావణమాసంలో జరిగే విశేష పూజ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. ఏర్పాట్లను ఆలయ మేనేజర్ గోరింట వినయ్ కుమార్ రాజు పర్యవేక్షిస్తున్నారు.

## శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీ హోమం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న శ్రీ వన దుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఘనంగా చండీ హోమం నిర్వహించారు.

ముందుగా ఆలయ అర్చకులు శ్రీ వనదుర్గ అమ్మవారిని వివిధ రకముల పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వ్రత పురోహితులు అమ్మవారికి శ్రీ సూక్తం పురుష సూక్తం మూల మంత్రములు నవగ్రహ అర్చన నిర్వహించి 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం హోమం నిర్వహించిన భక్తులకు వేద పండితులు వేద ఆశీర్వచనం గావించగా ఆలయ అర్చకులు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అర్చకులు, వ్రత పురోహితులు, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం న్యాయం చేయకపోతే ప్రతిదాడులకు దిగుతాం

**– మంత్రి సుభాష్‌కు దళిత సంఘాల హెచ్చరిక**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లాకు చెందిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అండదండలతో మంత్రి అనుచరులు చేస్తున్న రౌడీయిజాన్ని అరికట్టాలని ప్రభుత్వాన్ని దళిత నాయకులు డిమాండ్ చేశారు. న్యాయం జరగని పక్షంలో దళితులంతా యాక్షన్ ఫోర్స్‌గా మారి ప్రతిదాడులకు దిగుతామని దళితులపై దాడులు చేస్తున్న తన అనుచరులను మంత్రి సుభాష్ అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. జిల్లాలో ఈ మధ్యకాలంలో మంత్రి సుభాష్ అనుచరులు దళితులపై చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో 22 మండలాల దళిత ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం శుక్రవారం బుద్ధ విహార్‌లో డి.బి.లోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ వాసంశెట్టి సుభాష్ మంత్రి అయిన తర్వాత అమలాపురం మరియు జిల్లాలో మంత్రి అండ చూసుకుని రౌడీయిజం రాజ్యమేలుతుందని, దీనిని అరికట్టాల్సిన రాష్ట్ర మంత్రి సుభాష్ రౌడీలకు వత్తాసు పలకడం సిగ్గుచేటని ఆరోపించారు. తన అనుచరవర్గం దళితులపై దారుణమైన దాడులకు దిగుతుంటే ఖండించాల్సిన మంత్రి అర్థం లేని మాటలు మాట్లాడడం అన్యాయమని అన్నారు. జిల్లాలో మంత్రి అనుచరవర్గం దళితులపై చేస్తున్న దాడులకు మంత్రి సుభాష్ పూర్తి బాధ్యత వహించాలని, రాష్ట్ర మంత్రిగా దళితులకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దళిత యువకుడు ధోనిపాటి మహేష్ కుమార్ దాడి కేసులో నిందితులందరిపై రౌడీ షీట్ ఓపెన్ చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ఉద్యోగుల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన మంత్రి సుభాష్‌కు చెందిన రాయల్ కళాశాల గుర్తింపును రద్దుచేసి కళాశాల ప్రిన్సిపాల్ గుత్తుల విజయకుమార్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ కృష్ణారావును కలిసి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దళితులపై దాడులు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షులు డి.బి.లోక్, కన్వీనర్ జంగా బాబురావు, కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు, గొల్లపల్లి డేవిడ్ రాజు, కోకన్వీనర్ రేవు తిరుపతిరావు, గెడ్డం సురేష్ బాబు, కొంకి రాజమణి, పెనుమాల చిట్టిబాబు, సాపే బాలరవి, ఉండ్రు ఆశీర్వాదం, అయితాబత్తుల వెంకట కృష్ణారావు, జిత్తుగ సత్యనారాయణ, కప్పల శ్రీధర్, నల్లి శ్రీను, పాలమూరి మోహన్ బాబు, దుక్కుపాటి సత్యనారాయణ, గుత్తాల సుభాష్ చంద్రబోస్, నెల్లి వెంకటరమణ, గూటం సాయి, గంటి చిరంజీవి, నాగబత్తుల నరసింహమూర్తి, దేవరపల్లి తాతారావు, ముత్తాబత్తుల శ్రీను, కడిమి గంగాధర్, పండు సత్యనారాయణ, పాము సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గోదాసి పుండరీష్‌ను కలిసిన రైతు నాయకులు త్సవటపల్లి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామానికి చెందిన జనసేన నాయకులు, ఆక్వా రైతు సంఘం సలహాదారుడు త్సవటపల్లి నాగభూషణం మర్యాద పూర్వకంగా సొసైటీ అధ్యక్షులు గోదాసి పుండరీష్‌ను శుక్రవారం కలిశారు. ప్రమాణ స్వీకారంలో కలిసి శాలువ కప్పి అభినందనలు తెలిపారు. సొసైటీ నుండి అన్ని విధాలుగా రైతులకు అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాగ భూషణం విజ్ఞప్తి చేశారు. రానేలంక సొసైటీ అధ్యక్షుడు గోదాసి పుండరీష్ ప్రమాణ స్వీకారలో కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆయన వెంట నాయకులు కాయల బలరామ్, నంద్యాల సురేంద్ర తదితరులున్నారు.

# కారం తమ్మన్న దొర పేరుతో కొత్త జిల్లా ఏర్పాటు చేయాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం కేంద్రంగా ఆదివాసీ విప్లవ పోరాట యోధుడు కారం తమ్మన్న దొర పేరుతో కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు శుక్రవారం డిమాండ్ చేసారు.

రంపచోడవరం కేంద్రంగా కారం తమ్మన్న దొర పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని దేవీపట్నం మండలం దేవారం గ్రామ పంచాయతీ పోతవరం గ్రామంలోని ఏపీ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో బాలురు హాస్టల్ లో తొలి మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు కారం తమ్మన్న దొర 145 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తెల్లం శేఖర్ మాట్లాడారు. తొలి మన్యం వీరుడు కారం తమ్మన్నదొర రంపచోడవరం మండలం,బంధపల్లి గ్రామ కోయ ముఠాదార్ అని, 1839 నుండి 1880 వరకు రంపచోడవరాన్ని కేంద్రంగా చేసుకుని ఐదుగురు ముఠాదారుల మద్దతుతో 30 మంది ఆదివాసులతో కూడిన బలమైన సాయుధ సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బ్రిటిష్ వారిపై దఫా దఫాలుగా యుద్ధం చేసి, రంప తిరుగుబాటుతి రంప పితూరుకి నాంది పలికారన్నారు. ఆదివాసులకు చెందిన భూములు జోలికి, అడవుల జోలికి, సహజ సంపదల జోలికి వస్తె సహించేది లేదని బ్రిటిష్ వారితో 1880 జులై 25 తేదీన యుద్ధంలో కారం తమ్మన్న దొర వీరమరణం పొందారన్నారు. కాబట్టి కారం తమ్మన్న దొర పేరుతో రంపచోడవరం కేంద్రంగా కొత్త జిల్లా ప్రకటించాలన్నారు. అలాగే కారం తమ్మన్న దొర జీవిత చరిత్ర పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు. తొలి మన్యం వీరుడు స్వాతంత్ర్య సమరయోధుడు కారం తమ్మన్న దొర విగ్రహం రంపచోడవరం కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు. రంపచోడవరం కేంద్రంగా ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలని, కారం తమ్మన్న దొర వర్ధంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొలి మన్యం వీరుడు స్వాతంత్ర్య సమరయోధుడు కారం తమ్మన్న దొర గురించి విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు కారం తమ్మన్న దొర చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో కారం సురేష్ దొర, ఇన్చార్జి హెచ్ఎం జి.రాజు, ఉపాధ్యాయులు మడకం రామకృష్ణ దొర, ఎం.గోపాల్ కృష్ణ, బులియమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ర్యాలిలో రెవెన్యూ, పోలీస్ మెరుపు దాడి

**– 470 గ్రాముల గంజాయి స్వాధీనం, ఒకరి అరెస్ట్**




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ర్యాలీ గ్రామ శివారులో గంజాయి కలిగి ఉన్నారని వచ్చిన సమాచారంతో శుక్రవారం రెవెన్యూ, పోలీసు అధికారులు మెరుపుదాడి జరిపారు. ఎస్ఐ ఎస్.రాము, మండల డిప్యూటీ తాసిల్దార్ రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించిన దాడుల్లో పువ్వుల మణికంఠ అనే యువకుడుని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 470 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు. ఈ కేసులో మరి కొంతమంది ఉన్నారు.

# శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి ఆవిర్భావ వేడుకలు



**అన్నవరం, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి ఆవిర్భావ వేడుకలు శ్రావణ శుద్ధ పాడ్యమి శుక్రవారం నుంచి శ్రావణ శుద్ధ శనివారం విదియ ఘనంగా నిర్వహించనున్నారు. శ్రీ స్వామివారి ఆవిర్భావ వేడుకలు పురస్కరించుకొని ఆలయ ప్రాంగణ మంతా వివిధ రకమైన సుగంధ భరితమైన పుష్పములతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం ఆలయ ఈఓ వీర్ల సుబ్బారావు దీక్ష వస్త్రాలు అందజేశారు. అనంతరం అనివేటి మండపంలో రుత్వికులు సూర్య నమస్కారములు, నవార్నర్చన, పురాణ పారాయణులు, శ్రీ పురుష సూక్తం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆవిర్భావ వేడుకల్లో వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు, కళ్యాణబ్రహ్మ చామర్తి కన్నబాబు, పాలంకి పట్టాభిరామమూర్తి, నాగభట్ల రవి శర్మ, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాలంటీర్ల ఆగడాలకు అడ్డుకట్ట వెయ్యండి



**శంఖవరం, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో అరాచకాలు చేసి ప్రజల సమాచారాన్ని అరాచక శక్తులకు చేరవెయ్యడంలో కీలకపాత్ర వహించిన వాలంటీర్లతో ప్రస్తుతం సచివాలయ విధులను నిర్వర్తింపజేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండలంలో కొంతంగి గ్రామస్థులు కోరుతున్నారు. గత ప్రభుత్వంలో వాలంటీరుగా, వైసిపి కార్యకర్తగా ప్రజలను వేధించిన ఆకేటి శ్రీను చేత ప్రస్తుత అగ్రికల్చర్ అసిస్టెంట్ మణికంఠ సచివాలయ పనులు చేయించడంపై అధికారులకు ఫిర్యాదులు చేసారు. కీలక పాస్‌వార్డ్‌లు, ముఖ్యమైన పత్రాలు వైసిపి వారి దగ్గర ఉండటం వల్ల అవి అరాచక శక్తులకు చేరే ప్రమాదం ఉందని వెంటనే ఈఅంశంపై విచారణ జరిపించి విధుల పట్ల అజాగ్రత్త వ్యవహారించిన అగ్రికల్చర్ అసిస్టెంట్ మణికంఠపై శాఖాపరంగా విచారించి తగు చర్యలు చేపట్టాలని అదే విధంగా అరాచక శక్తులకు సచివాలయ ముఖ్యపత్రాలు, కంప్యూటర్ పాస్‌వర్డ్‌లు అందకుండా చూడాలని కోరారు.

# ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**– ఐటీడీఏ పిఓ కట్టా సింహాచలం**



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం ఆదేశించారు. రంపచోడవరం మండలం సీతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించిన వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వర్షాలు కురుస్తున్న కారణంగా వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా కావలసిన మందులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఎవరైనా జ్వరాలతో వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు చేసి రక్త నమోనాలు స్వీకరించి ఆయా వ్యాధులకు సంబంధించిన మందులు రోగులకు అందజేయాలన్నారు. సీతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, అదేవిధంగా ఎంతమంది బాలింతలు ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రతిరోజు సుమారు ఎంతమంది అవుట్ పేషెంట్లు వస్తున్నది, ప్రస్తుతం ఆసుపత్రిలో ఎంతమంది రోగులు ఉన్నది ఆయన ఆరా తీశారు. అలాగే ఆసుపత్రిలో ఎంతమంది వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నది ప్రాజెక్ట్ అధికారి తెలుసుకున్నారు.గిరిజన యువతకు శిక్షణ రంపచోడవరం ఏజెన్సీలోని గిరిజన యువతీ యువకులకు జిఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ చేసిన అభ్యర్థులకు ఇతర దేశాలలో ఉద్యోగాలు పొందే విధంగా జర్మనీ భాషలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం శుక్రవారం తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన యువతీ యువకులు జియన్‌యం, బీఎస్సీ నర్సింగ్ చేసిన యువతకు విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా సుమారు పది నెలలపాటు జర్మనీ లాంగ్వేజ్ నేర్చుకునే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని గిరిజన యువతీ యువకులు రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో ఆసక్తిగల వారు ఈ నెల 28వ తేదీ సాయంత్రం లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఆర్మీ ర్యాలీ, హాకీ టోర్నీలకు రూ.4 లక్షలు విరాళం అందించిన

**ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్స్ శృతి రెడ్డి, డా॥ సుగుణ రెడ్డి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆగష్టు నెలలో కాకినాడలో నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ, హాకీ జాతీయ జూనియర్ మహిళా టోర్నీ ఏర్పాట్లు చేయుచున్నామని, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలియజేయగా, ఆదిత్య విద్యాసంస్థల నుండి 4 లక్షల రూపాయల చెక్కును ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్స్ శృతిరెడ్డి, మరియు డాక్టర్ సుగుణారెడ్డి చేతుల మీదుగా కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌కి అందజేయడం జరిగింది.

ఈ సందర్భముగా ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో క్రీడలు కాకినాడలో నిర్వహించడం తమకు ఎంతో సంతోషంగా వుందని, క్రీడలు విద్యార్థులలో స్ఫూర్తిని పెంచుతాయని తెలియజేసారు. ఇంతటి మంచి కార్యక్రమానికి విరాళాలు అందించిన ఆదిత్య విద్యాసంస్థలకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

## రోటరీ ఆధ్వర్యంలో విద్యార్థులకు సిపిఆర్‌లో శిక్షణ

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** పాఠశాలలో 9 మరియు 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో సిపిఆర్‌లో శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని డాక్టర్ ట్రస్టు రామకృష్ణ చెప్పారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం శుక్రవారం సాయంత్రం క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ గుండె గుండెపోటు సంఘటనలతో ఇటీవల కాలం మృత్యువాత పడుతున్న సంఖ్య గణనీయంగా పెరగడం ఆందోళన కలిగించిందని, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి డ్రీమ్ ప్రాజెక్టుగా సిపిఆర్ లో రోటరీ సభ్యులతోపాటు పాఠశాల స్థాయి విద్యార్థులు కూడా శిక్షణ ఇవ్వడం ద్వారా తక్షణం ఈ వైద్యం చేయడం వల్ల ప్రాణాలు రక్షించడానికి ఎంతో అవకాశం ఉంటుందని డాక్టర్ రామకృష్ణ చెప్పారు.

రోటరీ సభ్యులకు కూడా సిపిఆర్ లో శిక్షణ ఇవ్వడానికి క్లబ్బు అధ్యక్షులు పెట్టాల్సిందిగా సూచించారు. కృష్ణాజిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా వరకు ఉన్న 18 రెవెన్యూ జిల్లాల పరిధిలోని అన్ని రోటరీ ట్రబుల్‌లో సిపిఆర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రాజెక్టు రూపొందిస్తున్నారని చెప్పారు. తొలిత కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్ స్వాగతం పలుకుగా కోశాధికారి ఉదయ్ చక్రవర్తి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్వీఎస్ రావు తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు జనసేన పార్టీని విస్మరిస్తున్నారు

**– జనసేన గ్రామ కమిటీ నాయకులు**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** మండలం ఇందుపల్లిలో కూటమి పొత్తు ధర్మాన్ని పాటించకుండా టిడిపి నాయకులు జనసేన పార్టీని విస్మరిస్తున్నారని జనసేన గ్రామ కమిటీ నాయకులు, ప్రజా ప్రతినిధులు శుక్రవారం ఆరోపించారు. గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గ్రామంలోని జనసేన నేతల మాటకు విలువ ఇవ్వడం లేదని, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగిరెడ్డి తాతారావు, ఉప సర్పంచ్ ఉగ్రింక రెడ్డి నాయుడు, ఎంపిటిసి సభ్యుడు కోరుమిల్లి రాంబాబు ఆవేదన వ్యక్తం చేసారు. కూటమి పార్టీల నాయకులతో గ్రామ సమన్వయ కమిటీ నియమించాలని డిమాండ్ చేసారు.

## ఎండేవా కంపెనీ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 35 మంది విద్యార్థులు ఎంపిక



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ యుసిఇకెలో 2025-26 విద్యాసంవత్సరం ప్లేస్‌మెంట్ సీజన్ విజయవంతంగా ప్రారంభమైంది. ఎండేవా కంపెనీ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ఈనెల 24, 25 తేదీలలో నిర్వహించబడింది. ఇందులో సిఎస్ఈ, ఈసిఈ, ఈఈఈ విభాగాల నుండి 130మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 35మంది విద్యార్థులు ఎంపికయ్యారు.ఈ ప్లేస్‌మెంట్ కార్యక్రమాన్ని ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ కరుణ అరవ సమర్థంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు విద్యార్థులు మరియు ప్లేస్‌మెంట్ సెల్ కృషిని అభినందించారు. వైస్ ఛాన్సలర్ ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ ప్లేస్‌మెంట్స్ ఎంపికైన విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు మరియు వారు తమ కెరీర్‌లో మరింతగా రాణించాలని సూచించారు.

# మెరుగైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి

**– శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పదంలో రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుప్పరిపాలెంలో తొలుగడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ మరియు స్థానిక నాయకులతో కలిసి స్థానిక 28 వ డివిజన్ నందు పర్యటించారు. స్థానిక ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తెలియజేస్తూ లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ దీర్ఘకాలిక ప్రణాళికలతో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళుతున్నారని, ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డిం సత్తిబాబు, సుంకర సూర్యనారాయణ, ఆనసూరి మాధవరావు, దవులూరి భద్రరావు, జీసీ చక్రపాణి, పప్పు రామకృష్ణ, వల్లపు దాసు మంగ, సాలిగ్రామ్ శ్రీనివాస్, గుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా అడపా శ్రీనివాస్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి జిఉపాధ్యక్షులుగా అడపా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. బీజేపీ అధ్యక్షులుఅడబాల సత్యనారాయణ ఆదేశాలు అందినట్టు తెలిపారు. అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామానికి చెందిన అడపా శ్రీనివాస్ రావు మూడుసార్లు పంచాయతీ బోర్డు వైస్ ప్రెసిడెంట్‌గా పని చేశారు. అల్లవరం మండల బిజెపి అధ్యక్షులుగా, అమలాపురం అసెంబ్లీ కో కన్వీనర్‌గా పని చేశారు. ఈ సందర్భంగా కిమ్స్ అధినేత కె.వి.వి.సత్యనారాయణ రాజు, పార్టీ మాజీ అధ్యక్షులు యాళ్ల దొరబాబు, మోకా వెంకటసుబ్బరావు అభినందనలు తెలిపారు.